ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన యువకులు

దుండిగల్, సెప్టెంబర్ 26 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు, యువజన, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును గురువారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలు, బస్తీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎమ్మెల్సీ రాజు సంబంధిత అధికారులతో మా ట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

దుండిగల్,సెప్టెంబర్26 : రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలో స్తానిక బీజేవైఎం నాయకులు సాయికృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఈటల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులతో పాటు రక్తదానం చేసిన యువకులను అభినందించి ప్రశంసాపత్రాలను అందజేశారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కే మాధవి, జిల్లా కన్వీనర్ డా.ఎస్. మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శులు గిరివర్ధన్‌రెడ్డి, విఘ్నేశ్వర్‌చారీ, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

కష్టపడి పనిచేసే కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీలో గుర్తింపు లభిస్తుందని అల్లాపూర్ కాంగ్రెస్ పార్టీనేత దేవరింటి మస్తాన్ రెడ్డి అన్నారు. అల్లాపూర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహా, మాచిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మహ్మద్ జమీర్ కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ డైరెక్టర్లుగా నియామితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని సన్మానించి అభినందనలు తెలిపారు.

– అల్లాపూర్, సెప్టెంబర్ 26

లింక్ రోడ్ల అభివృద్ధితో.. ట్రాఫిక్ తగ్గుతుంది

● ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

బౌరంపేట్-బహదూర్‌పల్లి లింక్‌రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్ తదితరులు

దుండిగల్, సెప్టెంబర్ 26 : లింక్ రోడ్ల అభివృద్ధితో ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్‌పల్లి –బౌరంపేట్ రహదారిలో రూ.60లక్షలతో ఎమ్మెల్యే సీడీపీ నిధులతో నూతనంగా నిర్మించిన లింక్ రోడ్డును బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, కౌన్సిలర్లు శంభీపూర్‌కృష్ణ, భరత్, సత్యనారాయణ, దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, నాయకులు సగ్గిడి శ్రీను, మైసిగారి శ్రీకాంత్, సగ్గిడి పద్మారావు,బాలరాజు యాదవ్, శ్యామ్, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ శంకర్‌నాయక్‌కు పరామర్శ..

దుండిగల్ మున్సిపాలిటీ, 27వ వార్డు కౌన్సిలర్ కే శంకర్‌నాయక్‌ను ఎమ్మెల్యే వివేకానంద్ పరామర్శించారు. రెండు రోజుల క్రితం శంకర్‌నాయక్ తల్లి లక్ష్మీబాయి మృతిచెందిన నేపథ్యంలో ఎమ్మెల్యే వివేకానంద్ శంకర్‌నాయక్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

గణేశ్‌నగర్ నాలా విస్తరణ పనులు పరిశీలన..

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ డివిజన్ గణేశ్‌నగర్‌లో రూ.1.80 కోట్ల వ్యయంతో చేపడుతున్న నాలా విస్తరణ పనులను గురువారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, పార్టీ శ్రేణులు, ఆయా శాఖల విభాగాల అధికారులతో కలిసి సందర్శించి పరిశీలించారు. నాణ్యతతో పాటు జాప్యం లేకుండా సకాలంలో పూర్తి చేసేలా అధికారయంత్రాంగం చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ శ్రేణులు, కేఎం గౌరీశ్, దూదిమెట్ల సోమేశ్‌యాదవ్, సత్తిరెడ్డి, కిశోర్ చారి, యేసు, అంజనేయులు జీహెచ్ఎంసీ ఇరిగేషన్ అధికారులు, అసోషియేషన్ ప్రతినిధులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత..

కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన పలువురికి సీఎం సహాయనిధి నుంచి విడుదలైన రూ.7 లక్షల విలువ చేసే చెక్కులను గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తన క్యాంపు కార్యాలయంలో బాధితులకు అందించారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కోర్ సబ్జెక్ట్‌ల బోధనకు అనుభవం ఉన్న అధ్యాపకులను కేటాయించాలని వినతి

జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న జేఎన్‌టీయూ ప్రొటక్షన్ ఫోర్స్ సభ్యులు

బాలానగర్, సెప్టెంబర్ 26 : కోర్ సబ్జెక్ట్‌ల బోధనకు అనుభవజ్ఞులైన అధ్యాపకులను కేటాయించాలని కోరుతూ జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్ నరసింహారెడ్డికి జేఎన్‌టీయూ ప్రొటక్షన్ ఫోర్స్ వినతిపత్రం అందజేసింది. గతంలో ఆయా సబ్జెక్ట్‌లను బోధించిన వారిని కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సానుకూలంగా స్పందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ఇప్పుడిప్పుడే ప్రారంభమైన సందర్భంగా భవిషత్‌లో ఉపయోగపడే కోర్ సబ్జెక్ట్‌లకు సీఎస్ఈ సీఎస్ఈ అనుబంధ బ్రాంచీల విద్యార్థులకు సీసీప్లస్‌ప్లస్, పీపీఎస్ పైథాన్ వంటి సబ్జెక్ట్‌లను మెకానికల్, సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఇంజినీరింగ్ మెకానిక్స్, ఇంజినీరింగ్ గ్రాఫిక్స్ వంటి సబ్జెక్ట్‌లను బోధించేందుకు బోధనానుభవం ఉన్న అధ్యాపకులను కేటాయించాలని కోరారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనిచేయాలి

అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్, సెప్టెంబర్ 26 : కూకట్‌పల్లి నియోజకవర్గం ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా మరమ్మతు పనులు చేపట్టాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను ఆదేశించారు. గురువారం కూకట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయా ప్రాంతాలలో ప్రజలకు ఇబ్బందులు కులుగకుండ ఉండడం కోసం వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. రాబోయే పండుగలు బతుకమ్మ, దసరా, దీపావళీ సందర్భంగా అన్ని విభాగాల అధికారులు సమన్వంతో పని చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండ తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రాంతాలలో నూతన రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థల పునరుద్ధరణకు కావాల్సిన నిధుల సమీకరణ కోసం అంచనాలు తయారు చేయాలని సూచించారు. బతుకమ్మ పండుగకు రంగదామును చెరువు వద్ద కావాల్సిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేయాలని సూచించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడ పడుచులకు ఎలాంటి ఆటంకం కలుగకుండ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఈలు గోవర్ధన్ గౌడ్, శ్రీనివాస్, డీఈలు శ్రీదేవి, శంకర్, ఏఈలు జలమండలి జీఎం ప్రభాకర్, డీజీఎం, మాజీ కార్పొరేటర్ పగడాల బాబు రావు, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఉద్యమ శిఖరం చాకలి ఐలమ్మ : ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేటలో చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, రజక సంఘం సభ్యులు

మూసాపేట / బాలానగర్, సెప్టెంబర్26 : భూమి కోసం, భుక్తి కోసం పోరడిన చా కలి ఐలమ్మ బహుజన పోరట యోధురాలని ఎ మ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మూసాపేట లోని ధోబీఘాట్‌లో ఈ దమ్మ రజక సంఘం అధ్యక్షుడు నోముల సుందర్, ప్రధాన కార్యదర్శి నోముల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ పగడాల బాబు రావు హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రావు

చాకలి ఐలమ్మ జయంతిని మోతీనగర్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో మోతీనగర్ ప్రధాన కూడలి వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలవేసి నివాళులప్పించారు. మోతీనగర్ రజాక సంఘం అధ్యక్షుడు లొంక సంపత్, చిట్యాల నర్సయ్య, గుమ్మడి రాజు లక్ష్మణ్, చిట్యాల నాగ రాజు, చిట్యాల అయోధ్య,లొంక ప్రవీణ్,లొంక యాకయ్య,వెంకటస్వామి,శనగరం భిక్షపతి తదితరులు పాల్గన్నారు.

– అల్లాపూర్, సెప్టెంబర్ 26

చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. చందానగర్ జీహెచ్ఎంసీ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి, జీహెచ్ఎంసీ ఏసీపీ నాగిరెడ్డి సిబ్బందితో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

– మాదాపూర్, సెప్టెంబర్ 26

తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిన ధీరవనిత ఐలమ్మ

చాకలి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

దుండిగల్,సెప్టెంబర్ 26 : తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి ధీరవనిత చాకలి ఐలమ్మ అని దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లో చాకలి ఐలమ్మ జయంతిని గురువారం నిర్వహించారు. పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. బౌరంపేట్‌లో చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలని సంఘం నాయకులు కోరగా, విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే అందిస్తానని హామీ ఇచ్చారు. రజక(చాకలి) సంఘం నాయకులు చాకలి సత్తయ్య, చాకలి జీతయ్య, చాకలి అశోక్, చాకలి నర్సింహ, చాకలి అంజయ్య, చాకలి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రజక నేతలు

అస్సాం సీఎంను కలిసిన కార్పొరేటర్ల బృందం

అస్సాంలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్ కొనసాగుతుంది. గురువారం అస్సాం రాజదాని గౌహతి మున్సిపల్ కార్యాలయంలో సీఎం హిమంత బిశ్వశర్మను జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల బృందం కలిసింది. ఇందులో భాగంగానే బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ కార్పొరేటర్ సతీశ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీలతారెడ్డి, సహచర కార్పొరేటర్లతో సీఎం కలిశారు. – బాలానగర్, సెప్టెంబర్ 26

యువత జాబ్ మేళాను సద్వినిమోగం చేసుకోవాలి

లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్ సిబ్బందితో జాబ్‌మాళాను పరిశీలిస్తున్న ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

మాదాపూర్, సెప్టెంబర్ 26: నైపుణ్య శిక్షణ, అనేక మంది యువతకు ఉపాధిని అందిస్తున్న లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్‌లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు స్పందన వచ్చింది. గురువారం చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి హుడా కాలనీలోని లైట్ హౌస్ కమ్యూనిటీస్ ఫౌండేషన్‌ను సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. యువత ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా 26 కంపెనీలు పాల్గొనగా 500 మందికి పైగా అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరైనట్లు లైట్ హౌస్ కమ్యూనిటీస్ నిర్వాహకులు తెలిపారు.

ట్రాఫిక్ అంతరాయం లేకుండా పనులను పూర్తి చేయాలి

కొంపల్లిలో రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్న మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్ 26 : సుచిత్ర నుండి కొంపల్లి వరకు కొనసాగుతున్న జాతీయ రహదారి-44 విస్తరణ పనులతో పాటు జంక్షన్ల అభివృద్ధి, ఫ్లైఓవర్ల నిర్మాణాల పనులను ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్‌రెడ్డి కోరారు. గురువారం కొంపల్లిలో పనులను జాతీయ రహదారి-44 నిర్మాణ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, మేనేజర్ రాఘవేంద్ర, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు పనులను పరిశీలించారు.

గాజులరామారంలో జోనల్ కమిషనర్ పర్యటన

లెనిన్‌నగర్‌లో పర్యటిస్తున్న జెడ్‌సీ అపూర్వచౌహాన్

దుండిగల్, సెప్టెంబర్ 26: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్‌లో గురువారం కూకట్‌పల్లి జోనల్‌కమిషనర్ అపూర్వచౌహాన్ పర్యటించారు. డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ బస్తీలో కమ్యూనిటీ హాల్, మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన సందర్భంగా ఆయా ప్రాంతాలల్లో జెడ్‌సీ పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం శ్రీనివాసనగర్‌లోని నాలాను సైతం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, మాజీ వార్డుకమిటీ సభ్యులు దేవు శ్రీనివాసరావు, బస్తీ నాయకులు బి.వెంకటేశ్, రవి చారి,శ్యామ్, రాజిరెడ్డి, తారాసింగ్, జీవీ. శ్రీనివాస్ యాదవ్, ఆర్.వెంకటేశ్, ఎస్.నాగరాజు, కుమార్, ఆదినారాయణ, గట్టయ్య, నవీన్‌రెడ్డి, ఎం.సంతోష్ పాల్గొన్నారు.

బాచుపల్లిలో పుట్టగొడుగుల్లా అక్రమనిర్మాణాలు

● ప్రభుత్వ ఆదాయానికి గండి..
● అంతా మేమే చూసుకుంటామంటున్న అధికార పార్టీ నేతలు
● చర్యలు తీసుకుంటామన్న కమిషనర్ సౌజన్య

బాచుపల్లి-నిజాంపేట్ రోడ్డులోని బంధం కుంట సమీపంలో అక్రమంగా ఏర్పాటు చేసిన వాణిజ్య కంటైనర్లు, లోపల నిర్మాణంలో ఉన్న షెడ్డు

దుండిగల్,సెప్టెంబర్ 26 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అక్రమనిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది, ఎక్కడ చూసినా అనుమతి లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల నిర్మాణాలే కనబడుతుండటం ఇక్కడి ప్రత్యేకత. కండ్ల ముందరే కండ్లు చెదిరే నిర్మాణాలు జరుతున్నా అటువంటిదేమి లేదని బుకాయించడం ఇక్కడి అధికారులకు పరిపాటిగా మారింది. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అసిస్టెంట్ సిటీ ప్లానర్ సేవలు అందాల్సి ఉండగా ఆ పోస్ట్ చాలాకాలంగా ఖాళీగా ఉండటం, ఇక్కడ పనిచేసే టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్(టీపీఎస్) అధికారి డిప్యూటేషన్ కారణంగా వారంలో మూడు రోజులుమాత్రమే అందుబాటులో ఉంటుండం కిందిస్థాయి ఉద్యోగులు(లైన్‌మెన్) లకు వరంగా మారిందంని స్థానికులు అంటున్నారు. పైగా ప్రస్తుతం సదరు టీపీఎస్ అధికారి లాంగ్‌లీవ్‌లో ఉండటం అక్రమార్కులకు మరింత కలిసివస్తుందని పేర్కొంటున్నారు. దీంతో కొంతమంది సిబ్బంది అక్రమనిర్మాణాలను ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకుండా మేనేజ్‌చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో అనుమతి లేని నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయంటున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి రావాల్సిన ఆధాయానికి భారీగా గండిపడుతుందని పేర్కొంటున్నారు.

అంతా తామే చూసుకుంటాం ..

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో కొందరు అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల వ్యవహారం రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతుంది. ప్రధానంగా కార్పొరేషన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న అనుమతులు లేని బహుళ అంతస్తుల భవనాల వద్ద ఓ యువనేత భారీగా వసూళ్లకు పాల్పడుతున్నట్లు తీవ్రమైన విమర్శలు చెలరేగుతున్నాయి. ఎవరైనా అతని మాట వినకుంటే నియోజకవర్గం పరిధిలోని ఓ బడా నాయకుడి పేరుచెప్పి బెదిరింపులకు దిగుతున్నట్లు తెలుస్తుంది. మరో వైపు బాచుపల్లికి చెందిన ఓ ప్రజాప్రతినిధి మున్సిపాలిటీ అధికారులు, అనధికారులు ఎవరు రాకుండా కాపాడుతానని బాచుపల్లి-నిజాంపేట్ ప్రధానరహదారిని ఆనుకుని ఉన్న బంధం చెరువుసమీపంలో ఓ భారీ షెడ్డు నిర్మిస్తున్న యజమాని నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైగా ఇప్పటికే ఇక్కడ రోడ్డును ఆనుకుని పదులసంఖ్యలో కంటైనర్లను వేసి వాణిజ్య సముదాయాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇక బాచుపల్లి కౌసల్యకాలనీలోను సదరు ప్రజాప్రతినిధి మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే ఐదంతస్తుల భవనం నిర్మిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. పైగా సదరు ప్రజాప్రతినిధి నిర్మిస్తున్న భవనం పూర్తిగా రోడ్డును ఆక్రమించి నిర్మిస్తుండటంతో గతంలో స్థానికుల అడ్డుకోగా కొంత కాలంగా టౌన్‌ప్లానింగ్‌లో ఉన్న తాధికారుల శూన్యత ఏర్పడటంతో ఇటీవల ఓ ఫేక్ డాక్యుమెంట్ సృష్టించి నిర్మాణ పనులు పూర్తిచేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అదే విధంగా బాచుపల్లి ఆర్‌టీసీ కాలనీలోను ఎటువంటి అనుమతులు లేకుండా పలు బహుళ అంతస్థుల నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు అన్నారు

చర్యలు తీసుకుంటాం

నిజాంపేట్ కార్పొరేషన్‌లో అసిస్టెంట్ సిటీప్లానర్ పోస్ట్ ఖాళీగా ఉంది. డిప్యూటేషన్ మీద ఇక్కడ టీపీఎస్‌గా సేవలు అందిస్తున్న అధికారి లాంగ్‌లీవ్‌లో ఉన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించాను. మూడు రోజుల్లో అసిస్టెంట్ సిటీప్లానర్ వచ్చే అవకాశం ఉంది. తమ దృష్టికి వచ్చిన అక్రమనిర్మాణాలపై చర్యలు చేపడుతున్నాం.

– కమిషనర్ సౌజన్య

సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రం అందజేత

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ మొగులమ్మ బస్తీకి చెందిన సంతోష్‌కుమార్ వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ గురువారం అందజేశారు. – మాదాపూర్, సెప్టెంబర్ 26

బ్రోచర్ ఆవిష్కరణ

గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో నవంబర్ 9వ తేదీన జరగనున్న నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సమావేశానికి చెందిన బ్రోచర్‌ను గురువారం కూకట్‌పల్లి వివేకనందానగర్ కాలనీలో కార్యక్రమ నిర్వాహకులతో కలిసి తన నివాసంలో ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ – మాదాపూర్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పీఏసీ చైర్మెన్‌గా నియమితులైన నేపథ్యంలో గురువారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన స్థానికులు రఘునాథ్‌రెడ్డి, భగవాన్, రామకృష్ణ తదితరులు.

– మాదాపూర్, సెప్టెంబర్ 26

సురేశ్‌నాయక్ నిబద్ధత కలిగిన నాయకుడు



సురేశ్‌నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ తదితరులు

మాదాపూర్, సెప్టెంబర్ 26: సురేశ్‌నాయక్ నిబద్ధత కలిగిన నాయకుడని కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. మాదాపూర్ చందానాయక్ తండాలో ఉంటున్న డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురేశ్‌నాయక్ గుండె పోటుతో హఠాన్మరణం చెందడంతో గురువారం మహేశ్‌కుమార్‌గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి సురేశ్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. నాయకులు జెరిపాటి జైపాల్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ యాదవ్ ఉన్నారు.

ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి హాని

స్వచ్ఛతాహి సేవ-2024పై విద్యార్థుల నృత్యప్రదర్శన

దుండిగల్,సెప్టెంబర్26 : ప్లాస్టిక్ వినియోగం వలన పర్యావరణానికి హానిజరుగుతుందని ప్లాస్టిక్ సంచులు వాడకుండా నిషేధించాలని దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ కే సత్యనారాయణరావు సూచించారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతాహి సేవ-2024 కార్యక్రమంలో భాగంగా గురువారం గాగిల్లాపూర్ తండాలో స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూప్ సభ్యులు తయారు చేస్తున్న జ్యూట్ బ్యాగులు తయారు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ జ్యూట్ బ్యాగులు వినియోగించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పలు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులతో పరిసరాల పరిశుభ్రతపైన అవగాహన కల్పించడంతో పాటు పాటలు, నృత్యాలు నిర్వహించడం ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ పి.సాత్విక్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రామచందర్, ప్రవీణ్, రమేశ్, జవాన్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

హైడ్రా అధికారులు బహదూర్‌పల్లి చెరువు నాలా పరిశీలన

బహదూర్‌పల్లిలోని బొబ్బా.. చెరువు అలుగునాలాను పరిశీలిస్తున్న హైడ్రా అధికారులు

దుండిగల్,సెప్టెంబర్ 26 : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, బహదూర్‌పల్లిలోని బొబ్బాఖాన్ చెరువు (లేక్ఐడీ 2859) ను హైడ్రా అధికారులు గురువారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా చెరువు అలుగునాలతో పాటు చెరువు పరిసర ప్రాంతాల